## క్లుప్తంగా

### కిడ్నాప్ కేసు నమోదు

మహాముత్తారం: మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన ఓ మైనర్‌ను కిడ్నాప్ చేసిన వ్యక్తిపై కేసు నమోదైంది. మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి శుక్ర వారం రాత్రి కిడ్నాప్ చేసి తీసుకుపోయినట్లు బాలిక తల్లి ఆదివారం మహాముత్తారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అడ్డూరి దేవరాజుపై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ మోహన్‌రెడ్డి తెలిపారు.

### టీటీయూ డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్‌ఎస్ ఆవరణలో ఆదివారం తెలంగాణ టీచర్స్ యూనియన్(టీటీయూ) డైరీని జిల్లా అధ్యక్షుడు సర్వర్ అహ్మద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోరగట్ల రవీందర్, రామారావు, నర్సింహస్వామి, భిక్షపతి, సతీష్, సారంగపాణి, జగన్, హేమలత పాల్గొన్నారు.

### ధర్నాకు తరలిరావాలి

ములుగు: కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు హక్కులను కట్టబెట్టాలని తీసుకోనున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నేడు(సోమవారం) గ్రామీణ ప్రాంత కేబుల్ టీవీ ఆపరేటర్లు హైదరాబాద్‌లో ధర్నా నిర్వహించనున్నారు. ఈనేపథ్యంలో ఇందిరాపార్కు వద్ద నిర్వహించే ఈ ధర్నాకు కేబుల్ ఆపరేటర్లు భారీగా తరలిరావాలని కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్మురాజు వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

### క్రీడలతో మానసికోల్లాసం



పోటీలను ప్రారంభిస్తున్న హరిసింగ్ నాయక్

బయ్యారం: క్రీడలతో యువకుల్లో శారీరక, మానసికోల్లాసం లభిస్తుందని ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తపేట గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే మండల స్థాయి క్రికెట్ పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాతా గణేష్, సర్పంచ్ మమత, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీనిధి లోన్లలో గోల్‌మాల్

- కుమ్మక్కైన వీఓ, అధికారులు
- సీఏని తొలగించాలని మహిళా సంఘాల డిమాండ్



ఆందోళన చేస్తున్న మహిళలు, గ్రామస్తులు

కన్నాయిగూడెం: కన్నాయిగూడెం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో స్త్రీనిధి లోన్లలో గోల్‌మాల్ జరిగిందని 18 మహిళా సంఘాల సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. వీఓ లీడర్, అధికారులు కలిసి మహిళా సంఘాల సభ్యుల ఖాతాల్లోని సొమ్మును కాజేశారని వాపోయారు. గ్రామంలో శ్రీరామాంజనేయ గ్రామ సంఘం సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొదుపు డబ్బులపై చర్చించగా మహిళా సంఘాల ఖాతాల్లో నుంచి సుమారు రూ.5 లక్షల వరకు నిధులు మళ్లించినట్లు సభ్యులు గుర్తించారు. లోన్ల సంబంధించి ఆన్‌లైన్‌లో ఒకవిధంగా, ఆఫ్ లైన్‌లో మరోవిధంగా నగదు బదిలీలు ఉండడంతో అసలు విషయం బయట పడిందని మహిళా సంఘాల సభ్యులు తెలిపారు. ఈక్రమంలో గోల్‌మాల్ ఎలా జరిగిందని స్త్రీనిధి అధికారులను సభ్యులు ప్రశ్నించగా ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండని శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ మహేష్ బదులివ్వడంతో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సీఏ, వీఓ, అధికారులు కుమ్మక్కు**

స్త్రీనిధి అధికారులు, సీసీ సత్యనారాయణరెడ్డి, వీఓఏ శ్రీధర్ కలిసి సంఘాల పొదుపు డబ్బులు స్వాహా చేశారని సంఘాల సభ్యులు తెలిపారు. సంఘాలకే తెలియకుండా డబ్బులు ఎలా బదిలీ చేస్తారని అధికారులను ప్రశ్నించగా దిక్కు ఉన్న చోట చెప్పుకోండి అని అధికారులు తమను హెచ్చరించారని వాపోయారు. ఒక్కో మహిళా సంఘం నుంచి రూ.పది వేల నుంచి రూ.60వేల వరకు డబ్బులు మాయం అయినట్లు సభ్యులు గుర్తించారు. స్త్రీనిధి లోన్ల విషయంలో అవకతవకలకు పాల్పడిన సీఏ (వీఓఏ) శ్రీధర్‌ను తొలగించి తక్షణమే నూతన సీఏని నియమించాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

- గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి రూరల్: దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధిసాధ్యమని టీపీసీసీ సభ్యుడు, భూపాలపల్లి కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆయన చేపట్టిన హాత్‌సే హాత్ జోడోయాత్ర ఆదివారం నాల్గో రోజు కొనసాగింది. పార్టీ అర్బన్ అధ్యక్షుడు దేవన్ ఆధ్వర్యంలో పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో పూజలు చేసిన అనంతరం సత్యనారాయణరావు యాత్ర ప్రారంభించారు. రాజీవ్‌నగర్, కారల్‌మార్క్స్ కాలనీ, యాదవ కాలనీ, కృష్ణకాలనీ, టీ2 క్వార్టర్స్, జవహర్ నగర్‌కాలనీ, పైలట్ కాలనీ, సత్తార్ నగర్‌లలో యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు పార్టీలో చేరగా సత్యనారాయణ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడారు. గెలిసిన ఎమ్మెల్యే భూపాలపల్లికి రింగురోడ్డు వేస్తానని



యాత్రలో పాల్గొన్న సత్యనారాయణరావు, తదితరులు

హామీఇచ్చి మర్చి పోయారన్నారు. సింగరేణి ఆస్పత్రిలో వైద్యుల పోస్టులు ఖాళీగాఉన్నా.. పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామన్నారు. ఉద్యోగాల క్యాలండర్‌ను ప్రకటిస్తామన్నారు. ప్రజలు ఒకసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. యాత్రలో నాయకులు ఐయిత ప్రకాశ్‌రెడ్డి, అంబాల శ్రీనివాస్, రాంనేని రవీందర్, చల్లూరి మధు, బుర్ర కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 1990–1991 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు అదే పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి మెమెంటోలతో సన్మానించారు. ఈ సందర్భంగా గతంలో జరిగిన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ.. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. కాగా, వారి గురువులైన అయిత రాజయ్య, తిరుపతాచార్యులు, సుదర్శన్, నరసింహారెడ్డి, సాంబయ్య, వెంకటేశ్వర్లు, నరసింహమూర్తి, శేఖర్, మోహన్‌రావులను మోమెంటోలతో ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శంకర్, సాంబమూర్తి, దేవేందర్, వెంకన్న, వెంగళరావు, మహేందర్, దేవేందర్‌రావు, భద్రయ్య, రమేష్, వకుళ, రమాదేవి, సుచరిత, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ ఎన్నిక

మహాముత్తారం: మండలంలోని మాదారం గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు గ్రామకమిటీని ఎన్నుకున్నారు. గ్రామకమిటీ అధ్యక్షుడిగా బోద సమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా పంతకాని క్రిష్ణస్వామి, ప్రధాన కార్యదర్శిగా పోలం పోషయ్య, కోశాధికారిగా సకినా చంద్రయ్య, ప్రచార కార్యదర్శిగా మంచినీళ్ల కృష్ణస్వామి, సంయుక్త కార్యదర్శిగా దయ్యం పోషయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిదంగా ఎస్టీసెల్ గ్రామశాఖ అధ్యక్షునిగా తగినేని లక్ష్మయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండలంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నియామకం



శ్రీనివాస్

కాటారం: బీఆర్‌ఎస్ పార్టీ సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడిగా కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్ట మధు ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మహిళా విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా రత్న సౌజన్యను నియమించినట్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలో స్వయంగా పుట్ట మధు ఇరువురికి నియామక పత్రాలను అందజేశారు. పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేయాలని సూచించారు. తమ నియామకానికి సహకరించిన పార్టీ ఇన్‌చార్జ్ పుట్ట మధుతో పాటు భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతర అభివృద్ధిని చూడలేక విమర్శలు



సమావేశంలో పాల్గొన్న నాయకపోడ్ నాయకులు

కాటారం: ప్రతాపగిరి గొంతెమ్మ గుట్ట లక్ష్మీదేవర జాతర అభివృద్ధిని చూడలేక కొంతమంది రాజకీయ నాయకులు చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య ఆరోపించారు. కాటారం మండల కేంద్రంలోని బీఎల్ఎం గార్డెన్స్‌లో ఆదివారం ఈ నెలలో జరిగిన గుట్టజాతరపై ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. లక్ష్మీదేవర జాతరను పురాతనకాలం నుంచి నాయకపోడ్ కులస్థులు జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఇప్పుడిప్పుడే ఆదరణ పొందుతున్న జాతరను ఓర్వలేక పలువురు రాజకీయ నాయకులు బీసీ కులాలకు చెందిన యాదవులు, నాయకపోడు కులస్థులు కలిపి చేసుకునే జాతర అని వ్యాఖ్యలు చేయడం శోచనీయం అని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను నాయకపోడు సేవా సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేశ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రాంచంద్రం, జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండ పోచయ్య, గాదె రవీందర్, గుంటి నాగరాజు, కోట అశోక్, మధునయ్య, సంతోష్, రాజేందర్ పాల్గొన్నారు.

### అవార్డు అందుకున్న సునీల్



అవార్డు అందుకుంటున్న సునీల్

చిట్యాల: సమాజమార్పునకు తన రచనలతో పలువురిని ఆకట్టుకుంటున్న మండలానికి చెందిన మ్యాదరి సునీల్‌కు కన్నతల్లి ఫౌండేషన్ వారు అవార్డును ప్రదానం చేశారు. ఈ మేరకు సంక్రాంతి జాతీయ పురస్కారానికి కవి రచయిత మ్యాదరి సునీల్ అవార్డు అందుకున్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు కొండమీది రాజన్ బాబు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు డాక్టర్ పాములపర్తి రామారావు, డాక్టర్ సుమన్ శర్మ, చైల్ వెల్ఫేర్ చైర్మన్ డాక్టర్ నాగమణి, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుమల్లి రవి, చింత శారద, భక్తరామదాసు 10వ తరం వారసుడు కంచర్ల శ్రీనివాసరావులు పాల్గొన్నారు

## మొక్కలు లేని ప్రకృతి వనం!

- నాలుగైదు మొక్కలు.. లక్షలాది రూపాయల ఖర్చు
- చెట్లపొదల్లో క్రీడా ప్రాంగణాలు
- బోర్డులకే పరిమితమైన అభివృద్ధి కార్యక్రమాలు



చెట్లు, తుప్పలతో ఉన్న క్రీడా ప్రాంగణం

ఏటూరునాగారం: గ్రామీణ ప్రాంతాల్లో చల్లని వాతావరణం, కాలుష్యాన్ని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల వారీగా ఎన్‌ఆర్ ఈజీఎస్‌లో భాగంగా పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేయించింది. ఈ పల్లె ప్రకృతి వనాలు సంబంధిత సర్పంచ్ ద్వారా ఈజీఎస్ కూలీలతో చేపట్టారు. అయితే జాబ్ కార్డులు ఉన్న కూలీలతోపాటు మెటీరియల్ ఖర్చు కూడా అందజేస్తుంది. ఇందు కోసం ఒక్కో పల్లె ప్రకృతి వనానికి రూ.2.2 లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించారు. కానీ, పలు గ్రామాల్లోని ప్రకృతి వనాల్లో మొక్కలే కన్పించకపోవడం గమనార్హం. నాలుగైదు మొక్కల పేరిట బిల్లులను తీసుకుంటూ నిర్వాహకులు ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామ పంచాయతీలోని పల్లె ప్రకృతి వనం పేరుకైతే ఉంది కానీ, చెట్లు మాత్రం కానరావు. అవును.. నిజమే.. మొక్కలు లేని ప్రకృతి వనంగా ఆ కేంద్రాన్ని వర్ణించినా అతిశయోక్తి లేదు. ఆ ఉన్న ఐదారు మొక్కలు కూడా ఏరిపారేసినట్లుగా అక్కడొకటి అక్కడొకటి ఉన్నాయి. ఇది చూస్తుంటే పల్లె ప్రకృతి వనమా లేక కేవలం డబ్బులు డ్రా చేయడానికే నాటి వదిలేశారా అనే అనుమానం కలుగకమానదు. ఈ పల్లె ప్రకృతి వనాన్ని విజిలెన్స్, కేంద్ర కంట్రోల్ అధికారులు తనిఖీ చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**క్రీడా ప్రాంగణాలు బోర్డులకే పరిమితం**

క్రీడా మైదానం అంటే క్రీడాకారులు ఆడుకునే విధంగా భూమి అంతా చదును చేసి సమాంతరంగా ఉండాలి. కానీ, ఇక్కడ భూమి ఎత్తు పల్లాలు.. నరికివేసిన చెట్ల మొదళ్లు.. తొలగించి తొలగించని పిచ్చిమొక్కల మొదల్లు సైతం దర్శనమిస్తున్నాయి. దానిని చూస్తే క్రీడా మైదానామా లేక అధికారులు నిధులు ఖర్చు చేసేందుకు ఫొటోలకు, రికార్డుల కోసం ఏర్పాటు చేసిన బోర్డులా అనే సందేహం కలుగక మానదు. గ్రామంలోని క్రీడాశక్తిని పెంపొందించేందుకు క్రీడాకారులకు అందుబాటులో ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతిలో భాగంగా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. ఒకే చోట బోర్డులు పెట్టి మూడు క్రీడా ప్రాంగణాల పేరున నిధులు డ్రా చేశారు. మండలంలోని కొండాయి పంచాయతీ పరిధిలోని మల్యాల, దొడ్ల, కొండాయి గ్రామాలకు ఒకే దగ్గర స్థలాలను ఎంపిక చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఒక ఎకరం విస్తర్ణంలో క్రీడా ప్రాంగణాన్ని నిర్మించాల్సి ఉంది. కానీ, ఒకే చోట క్రీడా మైదానాలను నిర్మించి బోర్డులకే పరిమితం చేశారు. ఆయా గ్రామాల్లో ఎంపిక చేసిన స్థలాలను చదును చేయించి క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ క్రీడా మైదానంలో వాలీబాల్, ఖోఖో, లాంగ్‌జంప్, రన్నింగ్ ట్రాక్, టెన్నీస్, కబడ్డీ కోర్టులు వేయించి వ్యాయామ సామగ్రి ఏర్పాటు చేయాల్సి ఉంది. బెంచీలు, ఇతర టేబుల్స్ ఉండాలి. వీటికి రక్షణగా ముళ్ల కంచె, బయో ఫెన్సింగ్ వేయాల్సి ఉంది. అంతే కాకుండా సరైన దారి కూడా లేదు. కానీ, కేవలం బోర్డులకే పరిమితం చేసి బిల్లులు డ్రా చేసుకున్నట్లు సమాచారం. ఒక్కో క్రీడా ప్రాంగణానికి రూ.రూ.4 నుంచి రూ.6 లక్షల వరకు ఖర్చు చేశారు. ఇలా ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు దుర్వినియోగం చేసి ప్రజాప్రతినిధులు, అధికారుల జేబులు నింపుకున్నారే తప్పా ప్రజలకు ఉపయోగపడింది లేదని స్థానికులు మండిపడుతున్నారు. మండల అధికారులు కూడా క్షేత్రస్థాయి పర్యవేక్షణ లేక ఏ ఒక్క మైదానం కూడా ఉపయోగంలో లేకపోవడం గమనార్హం. అధికారులు కేవలం డబ్బులు డ్రా చేయాలనే ఉద్దేశంతోనే అడవీ ప్రాంతాల్లో ఈ ప్రాంగణాలను ఏర్పాటు చేయడం శోచనీయం. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న క్రీడా ప్రాంగణాలు క్రీడాకారులకు ఉపయోగకరంగా ఉండే విధంగా నిర్మించాలని విద్యార్థులు, యువకులు, క్రీడాకారులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇదే విషయంపై పంచాయతీ కార్యదర్శి సతీష్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా.. ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉంది.

### పార్లమెంట్‌ను రద్దు చేయమనడం సిగ్గు చేటు

ములుగు: పార్లమెంట్‌ను రద్దు చేయాలని మంత్రి కేటీఆర్ మాట్లాడడం సిగ్గుచేటని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఏటూరునాగారం మాజీ ఎంపీపీ జాడి రామరాజునేత ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దమ్ముంటే గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూపాలని, కేంద్రం తరఫున విడుదల అయిన నిధులతో జరిగిన పనులను చూపడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తెలంగాణను సీఎం కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారనే విషయాన్ని మేధావులు, నిరుద్యోగులు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, రైతులు గమనించాలని కోరారు.

### క్రీడల్లో యువత రాణించాలి



క్రీడాకారులకు టీ షర్టులు, క్రికెట్ కిట్‌ను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

టేకుమట్ల: క్రీడల్లో యువత రాణించాలని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సర్పంచ్ పాలాల సరోత్తంరెడ్డి, ఎంపీటీసీ ఆదిరఘు క్రికెట్ క్రీడోత్సవాల్లో పాల్గొనే యువకులకు టీ షర్టులతో పాటు, క్రికెట్ కిట్‌ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ యువకులు అన్ని రంగాల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు పొందాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు, శరీర పటిష్టతను పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామస్తులు ఉన్నారు.

## 'మన్ కీబాత్' వీక్షించిన బీజేపీ నాయకులు



మన్‌కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

భూపాలపల్లి రూరల్: ప్రధాని నరేంద్రమోదీ ప్రతినెలా చివరి ఆదివారంలో చేపట్టే మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో 14వ వార్డు అధ్యక్షుడు రాజమౌళి అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు యుగేందర్‌తో కలిసి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై కార్యక్రమాన్ని కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడారు. దివ్యాంగులు వారికి కల్పించే సౌకర్యాలు, రైతులు పండించే పంటలు, నీటి నిల్వల గురించి మోదీ వివరించారని తెలిపారు. పనికి రాని వస్తువులను ఎలా రీ సైక్లింగ్ చేయాలో తెలిపారన్నారు. దేశంలోని కళాకారులు, వారి నైపుణ్యాలను కొనియాడినట్లు చెప్పారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, పార్టీ అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి, నాయకులు ఉనుకొండ రామకృష్ణ, కొరె సుధాకర్,మాలతి, పద్మ, సురేష్ పాల్గొన్నారు.

## బాధితులకు అండగా సీఎంఆర్‌ఎఫ్



చెక్కులు అందజేస్తున్న జెడ్పీటీసీ

చిట్యాల: రాష్ట్రంలోని నిరుపేద అనారోగ్య బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ పథకం అండగా నిలుస్తుందని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండలంలోని ముచినిపర్తి, గోపాలపురం, కొత్తపేట గ్రామాలకు చెందిన వారు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఆదుకోవాలని ఎమ్మెల్యే రమణారెడ్డిని కోరారు. స్పందించిన ఆయన రూ.52,000 సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను మంజూరు చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నందికొండ కవిత పాపిరెడ్డి, దుప్పటి రజిత శ్రీనివాస్, రైతు బంధు కన్వీనర్ ఉమ్మనవెన శంకర్, సంతోష్, తిరుపతి, రవి, తిరుపతి, గట్టయ్య, శ్రీధర్, శ్రీను, నగేష్, సురేష్, సురేష్, సురేష్, జగన్నాథం, సదయ్య, సదయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



మహదేవపూర్: నివాళులర్పిస్తున్న పుట్ట మధు, శ్రీహర్షిణి

మహదేవపూర్: మండలంలోని సూరారంలోని పలు బాధిత కుటుంబాలను పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిలు ఆదివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన జవ్వాజి సమ్మయ్య, దుర్గం మల్లయ్య, కుంభం మల్లక్క, రామక్క, రామక్క, బాణయ్య, భాను రెడ్డి, పరమేష్ సింగ్‌లు ఇటీవల వేర్వేరు కారణాలతో మరణించగ వారి కుటుంబాలను పరామర్శించారు.

**అందుకుతండాలో..**

చిట్యాల: మండలంలోని అందుకుతండా గ్రామంలో భూక్యా మంగమ్మ, అదే గ్రామానికి చెందిన నర్రా రాఘువారెడ్డి వేర్వేరు కారణాలతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను జెడ్పీటీసీ గొర్రె సాగర్ ఆదివారం పరామర్శిచి, ఓదార్చారు. ఆయన వెంట సర్పంచ్ సిద్దంకి భాస్కర్, వెంచరామి సర్పంచ్ కచ్చు మల్లేష్, భూక్యా రాజు, మహిపాల్‌రెడ్డి, శశిధర్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై రాజ్‌కుమార్

మహదేవపూర్: గ్రామాల్లో కొత్త వ్యక్తులు అనుమానితంగా కనిపిస్తే వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. మండలంలోని ఏన్కపల్లిలో ఆదివారం కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడారు. రాత్రి వేళల్లో కొత్తగా ఎవరైనా వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే పోలీస్‌లకు తెలియపర్చాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గుట్కా, అంబార్, గంజాయి, మద్యం వంటి వాటిని దూరంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్, సివిల్ పోలీస్‌లు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ నాయకులు విమర్శలు మానుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

కాటారం: మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై బీఆర్‌ఎస్ నాయకులు తమ విమర్శలు మానుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకుడు బొడ్డు మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. శ్రీపాదరావు, శ్రీధర్‌బాబు ఈ ప్రాంత అభివృద్ధి, బడుగుబలహీన వర్గాల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేశారని తెలిపారు. బహుజన వాదం పేరిట రాజకీయం తగదన్నారు. సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేశ్, మండల మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ, చీమల వెంకటస్వామి, సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, నాయకులు కోసరి భాస్కర్ పాల్గొన్నారు.

## రెండో రోజూ కొనసాగిన పూజలు



పూజలు చేస్తున్న మహేశ్వర్‌రెడ్డి దంపతులు

మల్హర్: మండలంలోని తాడిచర్ల ఓపెన్‌కాస్ట్(ఓసీపీ) ప్రాజెక్టులోని కాపురం ఏఎమ్మార్ క్యాంపు కార్యాలయంలో నూతనంగా నిర్మించిన దేవాలయాల్లో విగ్రహాల ప్రతిష్ఠ నేపథ్యంలో రెండో(ఆదివారం) రోజు పూజలు కొనసాగాయి. ఏఎమ్మార్ ప్రాజెక్టు కంపెనీ ఎండీ మహేశ్‌కుమార్‌రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు ఆదివారం ఆలయాల ఆవరణలో వేద పండితలతో సమక్షంలో ఉదయం గణపతి పూజ, కర్మణ:పుణ్యాహవాచనం, ఆవాహిత మండప దేవతా పూజలు, మూలమంత్ర అనుష్ఠానాలు, గణపతి, లక్ష్మి గణపతి, నవగ్రహ, వాస్తు, క్షేత్రపాలక, సర్వతోభద్ర, ఆయూశ్య సుదర్శన హోమాలు చేపట్టారు. అలాగే సాయంత్రం ప్రదోకాల పూజలు, పంచామృత సహితనానవిధ సుగంధ ద్రవ్యోదక జలాధివాసము, నైవేద్యం, హారతి తీర్థప్రసాద వితరణము, మంత్రపుష్పము కార్యక్రమాలు నిర్వహించారు.